సాయన్న బిడ్డను గెలిపించుకుందాం

కాంగ్రెస్, బీజేపీలతో కంటోన్మెంట్‌కు ఒక్క పైసా లాభం లేదు

- ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి లోకల్.. భారీ మెజార్టీ ఖాయం
- సోషల్ మీడియా ఇన్‌చార్జి క్రిషాంక్ అరెస్టును ఖండిస్తున్నాం
- ఎన్నికల సమీక్షలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జి.నివేదిత, తదితరులు

కంటోన్మెంట్, మే 2: కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.నివేదిత, బోర్డు మాజీ సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఎన్నికల ప్రచార సరళిపై ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. ప్రచారంలో ప్రజలకు ఏ విధంగా చేరువ కావాలో, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ముఖ్యంగా కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలను ఓట్లు అడగాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌తో దివంగత ఎమ్మెల్యే సాయన్నకు 30ఏళ్ల అనుబంధం ఉన్నదని, నియోజకవర్గ ప్రజలందరూ సాయన్న కుటుంబ సభ్యులేనని అన్నారు. సాయన్న బిడ్డ అయిన నివేదితకు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని, ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఏడాది కాలంలోనే తండ్రిని, చెల్లిని కోల్పోయిన అభ్యర్థి నివేదితకు ప్రజలందరూ దీవెనలు అందించాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ సహకారంతో కంటోన్మెంట్‌లో సాయన్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ఏరియా రక్షణ శాఖ ఆధీనంలో ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యేలా చొరవ చూపారని గుర్తు చేశారు. సాయన్న బిడ్డ నివేదిత తను కడుపులో పెట్టుకొని కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపైన ఉన్నదని అన్నారు. నివేదిత గెలుపు కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డిలు ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. కంటోన్మెంట్‌లో ఇతర పార్టీలకు స్థానం లేదని తలసాని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు క్యాడర్ లేదని చురకలంటించారు. ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ కే బూమ్‌రాంగ్ అవుతాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ కంటోన్మెంట్‌కు మాత్రం పైస లాభం లేదని మండిపడ్డారు. రోజుకో పార్టీ, పూటకో కండువా మార్చే నాయకులను పట్టించుకోవాల్సిన అవసరం లేదని తలసాని స్పష్టం చేశారు.

ఎంపీగా రాగిడి గెలుపు ఖాయం

మల్కాజిగిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులిద్దరు నాన్ లోకల్ అని, లోకల్ అయిన రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమన్నారు. మరో వైపు సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె క్రిశాంక్ అరెస్టును ఆయన ఖండించారు. నకిలీ ఫిర్యాదులతో అరెస్టు చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఎలాంటి పరిణామాలు జరగబోతున్నాయో చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు అని తాప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, లోకనాథం, భాగ్యశ్రీ, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, నాయకులు టీఎన్.శ్రీనివాస్, ఆకుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను వీడి కారెక్కిన మాజీ ఉప సర్పంచ్

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరికలు
- పది రోజులు సైనికుల్లా పనిచేయాలని పిలుపు

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

బడంగ్‌పేట, మే 2 : కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలు నచ్చక గులాబీ గూటికి వస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్‌తో పాటు మరి కొంత మంది గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే గులాబీ కాండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలవి కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదన్నారు. నాలుగు నెలల కాలంలో ఏ ఒక్క హామీని నెరవేర్చక పోవడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు విశ్వాసం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన పథకాలు ఇప్పుడు అమలు కావడం లేదని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు మండి పడుతున్నారన్నారు. చాలా మందికి రైతు బంధు పడలేదు, రైతు రుణ మాఫీ చేయలేదన్నారు. వేసవి కాలంలో కనీసం నీటి సమస్యను పరిష్కరించలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగానే మిషన్ భగీరథ ట్యాంక్‌లు, పైపులైన్లు వేసి రూపాయికే నాల్గా కనెక్షన్ ఇచ్చినట్లు తెలిపారు. ఉన్న వనరులను ఎలా వాడుకోవాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియడం లేదన్నారు. ప్రజలందరూ తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలలో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పది రోజుల పాటు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు శంకరయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, సాజత్, విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్, రవినాయక్, దేవులా నాయక్, పాండు నాయక్ తదితరులు ఉన్నారు.

ఓఆర్ఆర్ ఫేజ్-2 పనుల్లో వేగం పెంచండి

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ) : ఔటర్ రింగు రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్-2లోని ప్యాకేజి-1లో ఉన్న తుక్కుగూడ, పహాడీ షరీఫ్, సుల్తాన్‌పూర్, కాషాన్‌గుట్ట, గుర్రం గూడ, కమ్మగూడ, తిరుమల నగర్, నంది హిల్స్ రిజర్వాయర్లను ఎండీ సుదర్శన్ రెడ్డి గురువారం సందర్శించారు. అనంతరం సాహెబ్‌నగర్ డివిజన్ ఆఫీసులను సందర్శించి అక్కడి ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్ల వివరాలు తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, సీజీఎం అమరేందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నామినేషన్ తిరస్కరణపై జోక్యం చేసుకోలేం : హైకోర్టు

హైదరాబాద్, మే 2 (నమస్తే తెలంగాణ) : మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి వేసిన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాల్ చేసిన పిటిషన్‌లో జోక్యం చేసుకోబోమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. తన నామినేషన్‌ను తిరస్కరించారంటూ న్యాయవాది కేవీ గీతాకుమారి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్లు ప్రకటించింది.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి నిరాశ

ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయ్యాక బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్ల స్థానాలు మార్పు చేయాలని ఉత్తర్వులు జారీ చేయలేమని, ఈ వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం వద్దనే తేల్చుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి హైకోర్టు స్పష్టం చేసింది.

సాహితీ పురస్కారానికి నిత్యానందరావు ఎంపిక

తెలుగు యూనివర్సిటీ, మే 2 : తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022 సంవత్సరానికి గాను సాహితీ పురస్కారాలను ప్రకటించగా సాహిత్య విమర్శలో ఆచార్య వెలుదండ నిత్యానందరావు రచన అనుభూతి-అన్వేషణ ఎంపికైంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా, అధ్యక్షులుగా, పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షుడిగా వివిధ హోదాలలో పనిచేసి 2022 ఆగస్టులో పదవీ విరమణ చేసినా సాహిత్యంపై మక్కువతో అనేక గ్రంథాలను వెలువరించారు. సాహితీ పురస్కారానికి తన రచనను ఎంపిక చేయడం పట్ల నిత్యానందరావు న్యాయనిర్ణేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ర్యాండమైజేషన్ పక్రియ పూర్తి

మేడ్చల్, మే2(నమస్తే తెలంగాణ) : పారదర్శకంగా ర్యాండమైజేషన్ పక్రియ పూర్తి చేశామని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ర్యాండమైజేన్ పక్రియలో జిల్లా కలెక్టర్ గౌతమ్

వందే భారత్ దర్శకుడికి దాసరి ప్రతిభా అవార్డు

దాసరి ప్రతిభా అవార్డును అందుకుంటున్న మల్లం రమేశ్

అంబర్‌పేట, మే 2:సామాజిక, జాతీయతా అంశాలను ప్రాతిపదికగా తీసుకొని నిర్మించిన 'వందే భారత్ సేవ్ ఇండియా'అనే దేశభక్తి మూవీని నిర్మించిన కళారత్న మల్లం రమేశ్‌కు దాసరి ప్రతిభా పురస్కారం లభించింది. సీనియర్ దర్శక నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ దర్శక విభాగంలో రజాకార్ చిత్ర దర్శకుడు యాసా సత్యనారాయణను, వందే భారత్ దర్శకుడు మల్లం రమేశ్‌లను ఎంపిక చేసింది. ప్రముఖ నటుడు సుమన్, మాదాల రవి, ఫిల్మ్ చాంబర్ నేత దామోదర ప్రసాద్ ద్వారా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈ అవార్డును అందుకున్నారు.

బ్రాహ్మణులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

మంత్రి శ్రీధర్‌బాబు, సముద్రాల వేణుగోపాలచారిని శాలువాతో సత్కరిస్తున్న సమాఖ్య ప్రతినిధులు

ఆర్కేపురం, మే 2 : తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రతినిధులు గురువారం ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారిని మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలో సేవ లందిస్తున్న బ్రాహ్మణులందరికీ వివిధ కార్పొరేషన్లలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్, రఘు నందన్, నాగరాజు, భాస్కరమూర్తి, వి.సుబ్బారావు, మంగు రాఘవాచారి, వై.శ్రీనివాస్‌రావు, విజయలక్ష్మి, శశిధర్, తదితరులు ఉన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేశాం

కేంద్ర ఎన్నికల అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ వెల్లడించారు. భారత ఎన్నికల కమిషన్‌కు చెందిన సీనియర్ డిప్యూటీ సీఈఓ నితీష్ వ్యాస్ న్యూ ఢిల్లీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు ఎన్నికల జనరల్, పోలీస్ వ్యయ పరిశీలకులు రిటర్నింగ్ అధికారులతో పాటు రాష్ట్ర సీఈఓ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. పోలింగ్ అధికారుల రెండో దశ ట్రైనింగ్, హోమ్ ఓటింగ్‌లో పాల్గొనే పోలింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని రొనాల్డ్ రాస్ వివరించారు. సెక్యూరిటీ ప్లాన్ పోలింగ్ స్టేషన్‌లో బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్, హైదరాబాద్ ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల నియమావళి అనుసరించి అన్ని చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సికింద్రాబాద్ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ సరోజ్‌కుమార్, శ్రీవిద్య, పోలీస్ పరిశీలకులు శశాంక్ ఆనంద్, సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యయపరిశీలకులు అమిత్‌శుక్లా, సెంతిల్ కుమార్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ మధుకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ) : పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధులు అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 3 నుంచి 8 వరకు జరుగనున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నేపథ్యంలో గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో పోలింగ్ నిర్వహణపై ఆయా బృందాలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. కాగా ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ నిర్వహణ సిబ్బంది విధులు పూర్తి అవగాహనతో నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అంతకుముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ఆయా అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ పీఐ.శ్రీవిద్య, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, హైదరాబాద్ అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సీఈఓ మధుకర్ నాయక్, అడిషనల్ కమిషనర్ సునంద, తదితరులు పాల్గొన్నారు.

చెన్నై షాపింగ్ మాల్‌లో అక్షయ తృతీయ ఆఫర్లు

అక్షయ తృతీయను పురస్కరించుకుని చెన్నయ్ షాపింగ్ మాల్ కూకట్‌పల్లి బ్రాంచ్‌లో బంగారం కొనుగోళ్లపై యాజమాన్యం ఆఫర్లను ప్రవేశపెట్టింది. ఈ నెల 10వ తేదీ వరకు వీఏ 8 శాతం చార్జీలను మాత్రమే వసూలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ నిబంధనల నేపథ్యంలో గడువులోగా కొనుగోలు చేయదలిచిన వారు బంగారు ఆభరణపు ధరలో 10 శాతం అడ్వాన్స్‌గా చెల్లించి బుకింగ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ యాంకర్ సుమ కనకాల బుధవారం సందడి చేశారు.

– మియాపూర్, మే 2

హరేకృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌కు జనరేటర్ విరాళం

సిటీబ్యూరో, మే2(నమస్తే తెలంగాణ): అభాగ్యులకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీర్చుతున్న హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్‌కు రూ.54 లక్షల విలువజేసే 625కేవీఏ డీజిల్ జనరేటర్‌ను బీఎస్‌సీపీఎల్ ఇన్‌ఫ్రా కంపెనీ విరాళంగా అందించింది. గురువారం హరేకృష్ణ మూవ్‌మెంట్ నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కిచన్‌ను దాతలు బీఎస్‌సీపీఎల్ చైర్మన్ బి.కృష్ణయ్య, సెక్రటరీ రాఘవలు పరిశీలించి సేవా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు సత్య గౌర చంద్ర దాస ప్రభూజి పాల్గొన్నారు.

నెక్సస్ మాల్‌లో ఆర్మీ బూట్ క్యాంప్

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ) : వేసవి సెలవుల్లో అందరికి నగరంలో కొంగొత్త అనుభూతినిచ్చేందుకు అనేక సంస్థలు సిద్ధమవుతున్నాయి. అందులో భాగంగానే నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో 18 ఏళ్ల లోపు పిల్లల కోసం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆర్మీ బూట్ క్యాంప్ ప్రారంభించింది. సైనికుల రిక్రూట్‌మెంట్ ఎలా ఉంటుంది? వారి యుద్ధ సాహసాలు ఎలా ఉంటాయి? ఫైరింగ్ శిక్షణ ఎలా ఉంటుంది? యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తారు? తదితర ఆర్మీ సంబంధిత అన్ని విషయాలపై ఆర్మీబూట్ క్యాంప్ అవగాహన కల్పించనున్నది. ఈ క్యాంపు ఈనెల 31 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9గంటల వరకు ఆర్మీ అనుభూతి పంచుకోవచ్చని తెలిపారు. ప్రతి శని, ఆదివారం సైనిక శిక్షణ, వ్యూహాలకు సంబంధించిన వివిధ అంశాలపై మధ్యాహ్నం 3:30 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రత్యేక వర్క్‌షాపులు నిర్వహిస్తామని వెల్లడించారు. కాగా, నెక్సస్ మాల్‌లో 5వేల షాపింగ్ చేసిన వినియోగదారులకు ఉచితంగా ఈ ఆర్మీబూట్ క్యాంప్‌లోకి ప్రవేశం ఉంటుందని వివరించారు. షాపింగ్ చేసిన వారు ఇలాంటి అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. సాధారణంగా టికెట్ ధరలు రూ.199గా నిర్ణయించినట్లు చెప్పారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయండి

టీఎన్జీవో హైదరాబాద్ అధ్యక్షుడు ముజీబ్

సుల్తాన్‌బజార్, మే 2 : పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లాశాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ కోరారు. గురువారం నాంపల్లి గృహకల్ప ఆవరణలోని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో వివిధ శాఖల ఉద్యోగులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పెండింగ్ బకాయిలను విడుదల చేయడంలేదని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మే, జూన్ మాసాలలో ఉద్యోగుల పిల్లల పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, కాలేజ్ అడ్మిషన్లు, ఇతర అత్యవసర పనులకి డబ్బులు అవసరమవుతున్న తరుణంలో ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే బకాయిలను విడుదల చేయాలని కోరారు.

మాలలు బీజేపీకి ఓటు వేయవద్దు

ఖైరతాబాద్, మే 2 : బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగిపోయాయని, రాజ్యాంగం నిర్వీర్యానికి కుట్ర చేశారన్నారు. దళితులకు చట్ట సభల్లో అవకాశాలు ఇవ్వకుండా అగ్రకులాలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్ పరం చేసిందని, ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులను మోసగించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మాలలకు ఒక్కసీటు కూడా కేటాయించలేదన్నారు. ఈఎన్నికల్లో మాలలు బీజేపీకి ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేశ్, మన్నె శ్రీధర్ రావు, భాను ప్రకాశ్, బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చెన్నయ్య

ఎండల దృష్ట్యా.. మరిన్ని ట్యాంకర్లు

- వీలైనంత త్వరగా ట్యాంకర్ డెలివరీ
- జలమండలి సమీక్షలో ఎండీ సుదర్శన్ రెడ్డి

జలమండలి అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎండీ సుదర్శన్ రెడ్డి

సిటీబ్యూరో, మే 02 (నమస్తే తెలంగాణ) : ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా పెంచాలని జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ట్యాంకర్ మేనేజ్‌మెంట్‌పై గురువారం ఆయన జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మే నెలలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున ట్యాంకర్ బుకింగ్‌లు కూడా పెరగవచ్చని, అందుకు అనుగుణంగా ట్యాంకర్ల సంఖ్య, ఫిల్లింగ్ స్టేషన్లు, ఫిల్లింగ్ పాయింట్లను పెంచుకోవాలని సూచించారు. ట్యాంకర్ డెలివరీ సమయాన్ని సాధ్యమైనంత తగ్గించాలని ఎండీ సూచించారు. ప్రత్యేక ప్రణాళికల ద్వారా వినియోగదారులకు త్వరగా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయవచ్చని చెప్పారు.

చలివేంద్రాలు నడుస్తున్నాయా..?

ఏప్రిల్ నెలలో మొత్తం 2,37,570 ట్యాంకర్ ట్రిప్పులను డెలివరీ చేశామని ఎండీ వివరించారు. కాగా ఏప్రిల్ 1వ తేదీ నాటికి 613 ట్యాంకర్లు ఉండగా..ప్రస్తుతం 840 వరకు పెంచుకున్నట్లు తెలిపారు. మరిన్ని ట్యాంకర్లు సమకూర్చుకుంటామని వివరించారు. జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాలపైనా ఎండీ ఆరా తీశారు. సక్రమంగా నడుస్తున్నాయా లేదా ప్రజల నుంచి వస్తున్న ఆదరణ గురించి అధికారులను ఆడిగి తెలుసుకున్నారు. ఎంసీసీతో పాటు స్థానిక కార్యాలయాల్లో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎండీ తెలిపారు. ఈ సమీక్షలో డైరెక్టర్లు అజ్మీరా కృష్ణ, వీఎల్ ప్రవీణ్‌కుమార్, స్వామి, సీజీఎం, జీఎంలు పాల్గొన్నారు.

ట్యాంకర్ బుకింగ్, డెలివరీ సరళి

వివరాలు	మార్చి 31 నాటికి	ఏప్రిల్ 30 నాటికి
మొత్తం ట్యాంకర్లు	613	840
ఫిల్లింగ్ స్టేషన్లు	70	88
ఫిల్లింగ్ పాయింట్స్	108	162
రోజూవారీ బుకింగ్స్	4,945	7,193
రోజు వారీ డెలివరీ	6,579	9,275
సరఫరా చేసిన ట్రిప్పులు	1,69,452	2,37,570

ఇండియా గ్లోబల్ అంబాసిడర్‌గా డాక్టర్ ప్రవంతి గాదిరాజు

నియామకమైనట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించే కార్యక్రమాల్లో ఆమె తమ ప్రచారకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తుందని చెప్పారు.

– సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ)

రెడ్డి హాస్టల్‌కు దాతల సహకారం

అబిడ్స్, మే 2:ఎంతో ఘన చరిత కలిగిన రాజాబహదూర్ వెంకట్రాంరెడ్డి వసతి గృహం నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని రాష్ట్ర ప్రణాళికా సం